రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 277 ఆదివారం19-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## జగన్ కుట్రలను తిప్పికొట్టాలి

### పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు



అమరావతి కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంత్రులు స్పందిస్తున్నారు కదా అని పార్టీ నేతలు మిన్నకుండిపోతే సరిపోదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగన్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించాలని చంద్రబాబు సూచించారు. "ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడంలో మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పనిచేయాలి. జగన్ చేస్తున్న అబద్ధాలను మీడియా ముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది" అని

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి



### రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల

అమరావతి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను

మిగతా 2లో

# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

**- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్**
**-సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం**
**-కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి**
**-రెండేళ్లు అయినా కొంత మంది తీరులో మార్పులేదని స్పష్టం**



హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు ఐఏఎస్ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని అధికారులకు క్లాస్ పీకారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, డిపార్ట్‌మెంట్ హెడ్‌లు (హెచ్‌ఓడిలు) తమ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరించారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దు**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కొందరు అధికారులు పని తీరులో మార్పు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారి అయినా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సహించేది లేదు అని హెచ్చరించారు. అధికారుల అలసత్వం విడనాడి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలు, లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నతాధికారులు విధులు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు సొంతంగా



## పాకిస్థాన్ భూభాగమంతా మా రేంజ్‌లోనే ఉంది

### -రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్

న్యూఢిల్లీ భారత రక్షణ రంగం సరికొత్త మైలురాయిని చేరుకుంది. అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థ తొలి బ్యాచ్‌ను ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో విజయవంతంగా ఉత్పత్తి చేశారు. వాటిని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పొరుగుదేశం పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి రేంజ్‌లోనే ఉందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న కేంద్ర మంత్రి ప్రత్యర్థులు ఇకపై బ్రహ్మోస్ నుంచి తప్పించుకోలేరని అన్నారు. బ్రహ్మోస్ క్షిపణుల ప్రాముఖ్యతను వివరిస్తూ "ఇది కేవలం ఒక క్షిపణి మాత్రమే కాదు, భారతదేశ సామర్థ్యానికి ప్రతీక. వేగం, కచ్చితత్వం, శక్తి అనే మూడు లక్షణాలతో బ్రహ్మోస్ ప్రపంచంలోనే అత్యుత్తమ క్షిపణుల్లో ఒకటిగా నిలిచింది. బ్రహ్మోస్ మన సైన్యం, నౌకాదళం, వైమానిక దళాలకు వెన్నెముకగా మారింది." అని కొనియాడారు.'ఆపరేషన్ సిందూర్' భారతదేశ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందన్న కేంద్ర మంత్రి.. భారత్‌కు గెలుపు అలవాటుగా మారిందన్నారు. సిందూర్ సమయంలో బ్రహ్మోస్ కేవలం ఒక వ్యవస్థగానే కాకుండా మన దేశ భద్రతకు రుజువుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆ ట్రైలర్ చూసే పాకిస్థాన్‌కు భారత శక్తి

మిగతా 2లో



## తెలంగాణ బంద్ సక్సెస్

### -బీసీల జంగ్ సైరన్ దద్దరిల్లిందిగా

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం నుంచే మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాలు సహా పలు రాజకీయపార్టీల నేతలు రోడ్లపైకి వచ్చి

మిగతా 2లో

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల వేతనంలో కోత




-శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్య
-తల్లిదండ్రులను పట్టించుకోకపోతే 15 శాతం వరకు కోత విధిస్తామని వెల్లడి
-తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్న సీఎం



## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

-ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా

## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య

### -భరోసా ఇచ్చిన కేటీఆర్



2లో

## ఆర్థిక వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం

### ఉద్యోగ సంఘాల నేతలతో సీఎం చంద్రబాబు



2లో

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు

-తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు



# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని సీఎం రేవంత్ రెడ్డి క్లాస్ పీకారు.

**ముఖ్యమైన దస్త్రాలు ఆగిపోవడానికి వీల్లేదు**

రాష్ట్రాభివృద్ధితోపాటు రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం కోసం అధికారులు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతం అవుతాయని ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలి అని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల కార్యదర్శుల నుండి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవాలని పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు అని చెప్పుకొచ్చారు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యచరణను వెంటనే చేపట్టాలని సీఎం ఆదేశించారు. పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన అమలు చేయడంలో ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలను తన దృష్టికి తీసుకురావాలని సీఎంఓ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**పెండింగ్ బకాయిలపై ఫోకస్ పెట్టండి**

మరోవైపు కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ నిధులపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేంద్ర గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చే నిధులను తక్షణమే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల కార్యదర్శులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర వాటా చెల్లించి పెండింగ్‌లో ఉన్న కేంద్ర నిధుల విడుదల కోసం ఎదురుచూస్తున్న పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. తమ పరిధిలోని శాఖలపై ప్రతివారం తనకు నివేదికలు అందజేయాలని ప్రగతిని సమీక్షిస్తానని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంఓ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణ బంద్ సక్సెస్

నిరసనలు, ధర్నాలు, మానవహారాలు చేపట్టారు.

**డిపోలకే పరిమితం అయిన ఆర్టీసీ బస్సులు**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల వద్ద బస్సులను అడ్డుకున్నారు. దీంతో హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రవాణా సౌకర్యం లేక ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని పలు ప్రాంతాల్లో క్యాబ్లు, ప్రైవేటు రవాణా వాహనాల డ్రైవర్లు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

**బీసీ బంద్ లో అన్ని జిల్లాలలో ధర్నాలు, రాస్తారోకోలు**

బంద్ కు మద్దతుగా వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడగా, విద్యా సంస్థల యాజమాన్యాలు సెలవులు ప్రకటించాయి. అత్యవసర సేవలకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఆసిఫాబాద్, సిద్దిపేట, మహబూబాబాద్, కామారెడ్డి, జగిత్యాల, నల్లగొండ, కొత్తగూడెం, సిరిసిల్ల, నిర్మల్, మెదక్,నాగర్ కర్నూల్, వరంగల్ , హన్మకొండ తదితర జిల్లాల కేంద్రాల్లో బీసీ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నేతలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు.

**తెలంగాణా బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ మంత్రులు**

బీసీ జేఏసీ నాయకులు హైకోర్టు స్టే ఆర్డర్ ను నిరసిస్తూ తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మంత్రులు సైతం బంద్ లో పాల్గొన్నారు. మంత్రులు కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన దేనిని డిమాండ్ చేశారు బిజెపి, బి ఆర్ ఎస్ తోడు దొంగలని బీసీ ద్రోహులని మండిపడ్డారు.

**బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వాల్సిందే**

రాష్ట్ర గవర్నర్ ఒక్క సంతకం పెట్టి బిసి బిల్లుకు ఆ సమస్య వచ్చేది కాదని ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేవని, బిజెపి డ్రామా వల్లనే, బీసీల ఆశలన్నీ అడియాసలయ్యాయి అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రావలసిన న్యాయమైన వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

**బంద్ లో పాల్గొన్న కవిత**

మరోవైపు కేసీఆర్ తనయ కవిత కూడా బంద్ లో పాల్గొన్నారు. ఖైరతాబాద్లో బంద్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు. ఖైరతాబాద్ చౌరస్తాలో నిర్వహించిన మానవహారం లో పాల్గొన్న కవిత బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు తమ ఆందోళన విరమించేది లేదన్నారు.

# ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.

పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.

రైతులు సులభంగా వాట్సాప్‌లో “హాయ్” అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %ఢ% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు,

# కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య

హైదరాబాద్ పద్మశ్రీ అవార్డు గ్రహీత, దర్శనం మొగులయ్యకు భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మొగులయ్య కేటీఆర్ నివాసంలో ఆయనను కలిసి తన సమస్యలు చెప్పుకున్నారు. మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కేటీఆర్, మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తనకు హయత్ నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుండి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు వివరించారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువైన భూమిని తనకు ఉచితంగా అందిస్తే దీన్ని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని మొగులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాను కట్టుకున్న గోడలను ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంలో అనేక సార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లిన తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన కేటీఆర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కేటాయించిన భూమి విషయంలో కొందరు వ్యక్తులు కోర్టుల్లో కేసులు వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కోరారు. అలాగే, మొగులయ్య ఆ స్థలంలో కట్టుకున్న గదిని కూడా కొంతమంది కూల్చివేసిన పరిస్థితి ఉందని మొగులయ్య చెప్పారని పేర్కొన్నారు. మొగులయ్య భూమికి, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు కేటీఆర్ సూచించారు. అవసరమైతే, మొగులయ్యకు ఎదురవుతున్న న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఒకప్పుడు లింగాల అడవుల్లో 12 మెట్ల కిన్నెర వాయించుకునే తనకు అప్పటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ప్రేమతోనే గుర్తింపు దక్కిందని మొగులయ్య అన్నారు. కేసీఆర్ తనను గుర్తించి ఉగాది పురస్కారం ఇచ్చి గౌరవించడం వల్లనే తన కళ ప్రపంచం దృష్టికి చేరిందని, తదనంతరం పద్మశ్రీ అవార్డు కూడా దక్కిందని పేర్కొన్నారు. కేసీఆర్ తమ కుటుంబం కోసం చేసిన సహాయానికి, తమ కష్టాలన్నీ తీర్చినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే

# ఉద్యోగుల వేతనంలో కోత

హైదరాబాద్ తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతా జమ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యోగుల జీతం వారి ఖాతాలో జమ అయిన వెంటనే, కొంత మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేసేలా చట్టం తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, ఈషాన్ రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. కానీ నాటి రాజకీయ పార్టీల నాయకులు నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకుని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. గత పాలనలో వారి కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని శ్రీమంతులుగా చేయడం కోసమే పదేళ్ళ పరిపాలన సాగిందని అన్నారు. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం అయి ఉండేది కాదని అన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదని అన్నారు. తన ఫామ్ హౌస్‌లో ఎకరా పంటపై రూ. 1 కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారని అన్నారు. ఎకరాకు కోటి ఆదాయం వచ్చే విద్యను, యువత, ప్రజలకు ఎందుకు నేర్పించలేదని ప్రశ్నించారు

## పాకిస్థాన్ భూభాగమంతా మా రేంజ్‌లోనే ఉంది

సామర్థ్యాలు అర్థమయ్యాయని చెప్పుకొచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఈ నూతన ఇంటిగ్రేషన్, టెస్ట్ ఫెసిలిటీలో మిస్సైల్ కనెక్షన్, టెస్ట్, క్వాలిటీ కంట్రోల్‌లకు అవసరమైన అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ ఏడాది మే 11న ఈ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ యూనిట్ నుంచి విజయవంతంగా క్షిపణులను ఉత్పత్తి చేయడం ద్వారా కీలక మైలురాయిని చేరుకుంది భారత్. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండు దేశాలతో రూ.4 వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారని, అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3 వేల కోట్లు అవుతుందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ప్రతి ఏటా రూ.5 వేల కోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని తెలిపారు.

## జగన్ కుట్రలను తిప్పికొట్టాలి

ఆయన నేతలకు ఉద్బోధించారు.

ఇదే సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేశ్ పై నమోదైన మద్యం కుంభకోణం కేసు ప్రస్తావనకు వచ్చింది. ఆయనను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కొందరు సీనియర్ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగుతోందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టత ఇచ్చారు. దర్యాప్తులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు వారు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

న్యూఢిల్లీ ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడుకుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్‌లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు. కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చుని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## ఆర్థిక వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం

అమరావతి “రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది, గూడుపుఠాణీలకు తావులేదు. గత పాలకులు చేసిన అప్పులు, అనుత్పాదక వ్యయం రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి రావాలి. ఆర్థిక వెసులుబాటు రాగానే తప్పకుండా పీఆర్సీ ఇస్తాం, దీనికి కొంత సమయం పడుతుంది” అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ సంఘాలను కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ఉద్యోగులకు ఒక మంచి వార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో సమావేశమైనట్లు ఆయన తెలిపారు. శనివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏపీఎన్జీవో, ఏపీ జేఏసీ అమరావతి, సచివాలయ ఉద్యోగ సంఘం సహా పలు ఉపాధ్యాయ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తి స్పష్టత ఇచ్చారు.

రాష్ట్ర మొత్తం వ్యయంలో 91 శాతం, అంటే రూ.51,452 కోట్లు కేవలం ఉద్యోగుల జీతభత్యాలకే వెళ్తోందని సీఎం వివరించారు. “గత ఐదేళ్లలో పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ (38%), తమిళనాడు (42%), కర్ణాటక (39%) తమ వ్యయాన్ని తగ్గించుకుంటే, మన రాష్ట్రంలో మాత్రం భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు చేశారు. ఈ విధ్వంసాన్ని సరిదిద్దేందుకే ప్రజలు కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు,” అని చంద్రబాబు అన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన సీపీఎస్ రద్దు అంశంపై కూడా ఆయన స్పందించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు తీర్పు ఉందని, దానిని పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఒక కేబినెట్ సబ్ కమిటీ ఉందని, ఎప్పటికప్పుడు సమస్యలను చర్చించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి ఉద్యోగులే ప్రధాన రథచక్రాలని, వారు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని సీఎం పేర్కొన్నారు. “ప్రభుత్వం పాలసీలను తీసుకొస్తుంది, కానీ వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది ఉద్యోగులే. సంపద సృష్టిస్తేనే సంక్షేమం సాధ్యమవుతుంది. గూగుల్ వంటి దిగ్గజ సంస్థ విశాఖకు రావడం సుపరిపాలన వల్లే సాధ్యమైంది. అందరం కలిసి ‘ప్రభుత్వం మనది’ అనే భావనతో పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలుపుదాం” అని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ, ఆప్కాస్ ఉద్యోగులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగానే చూస్తున్నామని, ఎవరినీ కించపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఉద్యోగులందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు

హైదరాబాద్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపు నుంచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వరకు పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్తగా ఆవిర్భవించిన ‘తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్’ ప్రారంభోత్సవం ఈ వ్యాఖ్యలకు వేదికైంది. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి కవిత ఈ కొత్త ఫెడరేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లకు ఇప్పటికీ హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు నిలిచిపోయాయని, దీపావళి లోపు వాటిని చెల్లించాలని కవిత ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని పాటిస్తూ, కేజీబీవీ టీచర్ల జీతాలను పెంచాలని సూచించారు. అదేవిధంగా, గురుకుల టీచర్లపై హాస్టల్ డ్యూటీల భారం వేయకుండా, ప్రత్యేకంగా వార్డెన్లు, కేర్‌టేకర్లను నియమించాలని అన్నారు. న్యూ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఒలింపిక్ పతకాల గురించి మాట్లాడే ముందు, పాఠశాలల్లో కనీసం పీఈటీ టీచర్లు లేరన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కవిత చురక అంటించారు. పీఈటీలు లేకుండా క్రీడల్లో పతకాలు ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీచర్లు కీలక పాత్ర పోషించారని, కోటి బతుకమ్మ జాతరను విజయవంతం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ గురువని, ఆయనే తనకు అత్యంత ఇష్టమైన ఉపాధ్యాయుడని పేర్కొన్నారు. పాత సంఘాలతో కలిసి టీజేటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
ఆదివారం19 అక్టోబర్2025

# బీసీలకు 42 % రిజర్వేషన్లను కేటాయించాలి.

### తెలంగాణ రాష్ట్రం బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం బిఆర్ఎస్ పార్టీ మద్దతు



తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 18బి.సి.సంఘాల రాష్ట" బంద్"కు శ్రీరంగాపూర్ మండల బీఆర్ఎస్ మద్దతు. బి.ఆర్.ఎస్ పార్టీ మండల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అంబేద్కర్కి వినతిపత్రం సమర్పించిన మండల బిఆర్ఎస్ నాయకులు. ఈరోజు శ్రీరంగాపురం మండల కేంద్రంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశానుసారం,, తెలంగాణ రాష్ట్ర బీసీ వర్గాల సామాజిక న్యాయం సాధనలో భాగంగా బీసీ రిజర్వేషన్లను ప్రస్తుత 26 శాతం నుండి 42 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ పార్టీ తరఫున అంబేద్కర్ గారికి వినతిపత్రం (రిక్వెస్ట్ లెటర్) అందజేయడం జరిగింది.
బీసీ వర్గాల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై రాష్ట వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట బంద్ కు పూర్తి మద్దతు ప్రకటించింది. బీసీ వర్గాలు సమాన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్య మరియు ఉద్యోగాల్లో తగిన స్థానం పొందే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని పార్టీ నాయకులు తెలిపారు.బీసీ సమాజ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ డిమాండ్ ను వెంటనే ఆమోదించాలంటూ కోరింది.

ఈరోజు జరిగిన తెలంగాణ బందులో బీసీల రిజర్వేషన్ కోసం మద్దతు ప్రకటిస్తూ సంపూర్ణంగా బందును ప్రకటించిన వ్యాపారవేత్తలు,, చిన్న చిన్న వ్యాపారులు, ప్రత్యక్షంగా పాల్గొని బంద్ కు మద్దతు సంఘీభావం తెలిపారు. బంధు కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు.

### శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ని బీసీ పొలిటికల్ జేఏసీ బీసీ బంద్ విజయవంతం.




తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 18మండల అధ్యక్షులు ధర్మేందర్ సాగర్ ఆధ్వర్యంలో ఈ రోజు శ్రీరంగాపూర్ మండలంలో స్వచ్ఛందగా బంధులో పాల్గొనడం జరిగింది.బీసీ రిజర్వేషన్లు 42% సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని, తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు ధర్మేందర్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని రమేష్ టౌన్ అధ్యక్షులు సోప్పరి రమేష్ మండల ఉపాధ్యక్షుడు గుంటి రవి సాగర్ మండల కార్యదర్శి తోట రవి మండల నెంబర్ ప్రవీణ్ గౌడ్ విష్ణు నవీన్ గణేష్ కురుమూర్తి తిరుపతి పెంటయ్య రాఘవేందర్ అర్జున్ వినయ్ డింపు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ బంద్.





తొలి సమయం.ఇనుగుర్తి,అక్టోబర్ 18: ఇనుగుర్తి మండల కేంద్రంలో బీసీల రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం తలపెట్టిన తెలంగాణబంద్ విజయవంతంగా ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ హక్కులు కల్పించాలని వచ్చే స్థానిక ఎలక్షన్లో దాన్ని అమలు చేయుటకు ప్రతి ఒక్క బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ ఈ బంద్ లో పాల్గొని పెద్ద బస్టాండ్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పరిచి మండల కేంద్రంలోని అన్ని వ్యాపార సంబంధ సంస్థ లు దుకాణాలు బ్యాంకులు పాఠశాలలు,అంబేద్కర్ యువజన సంఘం,కూడా సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగినది.

### బి సి లకు మద్దత్తు గా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొమరారం గ్రామం లో సంపూర్ణ బంద్

### బి సి ల న్యాయ మైన డిమాండ్ నిబీజేపీ ప్రభుత్వం పరిష్కారం చేయాలి



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 18.బి సి లకు 42%రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ ల భాగంగా ఇల్లందు మండలం కొమరారం లో అఖిలపక్ష (న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బి ఆర్ ఎస్)పార్టీల ఆధ్వర్యంలో కొమరారం లో వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ ను పాటించి సంపూర్ణ మద్దత్తు ను తెలియచేసారు.
ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు మరియు సేవాలాల్ సేన నాయకులు మోతిలాల్, మాలు, జోగా క్రిష్ణ,మంచ రమేష్, పోలేపల్లి నాగేశ్వరరావు,బుర్రి ప్రవీణ్, ప్రేమ్ కుమార్, దేవేందర్, రామకృష్ణ, తరాచంద్, సుధాకర్, శ్రీనివాస్, పుష్పరాజ్, గుగులోత్ దేవా, నాలి సుధాకర్, జీవన్, బోడక శ్రీను, కాంపాటి క్రిష్ణ,మంచ కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.
కొమరారం గ్రామ అఖిలపక్ష పార్టీలు, సి పి ఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ (ఐ ఎన్ సి), భారత రాష్ట్ర సమితి(బి ఆర్ ఎస్),బి సి ఐక్య వేదిక,సేవాలాల్ సేన.

### -కేంద్రాన్ని నిలదీసిన మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్



తొలి సమయం మహబూబాబాద్ /సీరోల్, అక్టోబర్ 18: ప్రభుత్వ విప్పు డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు సీరోలు మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ బీసీ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బంద్ ను విజయవంతం చేశారు సీరోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. బంద్ సందర్భంగా బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సమాఖ్యలు, యువజనులు విస్తృతంగా పాల్గొన్నారు అని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనగణన చేసి వారి జనాభా 56 శాతానికి పైగా ఉన్నట్లు నిర్ధారించింది. దానికి అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, గవర్నర్ మరియు రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఆ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోంది. రాష్ట్రంలో ఒక మాట, కేంద్రంలో మరో మాట చెబుతూ బీసీలను మోసం చేస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు."బీసీలు ఈ దేశానికి వెన్నెముక. వారిని రాజకీయంగా పక్కనబెట్టి, వారి హక్కులను లాక్కోవడం ఎక్కడి న్యాయం? కేంద్ర ప్రభుత్వం నిజంగా సమానత్వాన్ని నమ్మితే వెంటనే 42 శాతం రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి." ఇస్లావత్ సుధాకర్ ఇంకా హెచ్చరిస్తూ ు "బీసీలు మళ్లీ మోసపోవు. ఇప్పుడు వారు చైతన్యంతో ఉన్నారు. హక్కులు కాయమయ్యే వరకు పోరాటం ఆగదు" అన్నారు. బంద్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత నినాదాలతో సీరోల్ వీధులు మార్మోగించగా, "బీసీలకు న్యాయం జరగాలి %-% 42% రిజర్వేషన్ తప్పనిసరి" అనే నినాదాలు ప్రజల్లో ఉత్సాహం నింపాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బి.సి రిజర్వేషన్ల సాధనలో న్యాయవాదులు ముందుండాలి





### రాష్ట బంద్ ర్యాలీలో పాల్గొన్న వరంగల్ న్యాయవాదులు

తొలి సమయం వరంగల్ అక్టోబర్ 17: తరతరాలుగా చాకిరి చేస్తున్న బి.సి కులాలకు న్యాయంగా దక్కాల్సిన వాటా సాధన పోరాటంలో న్యాయవాదులు ముందుండాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన న్యాయవాదులు బి.సి రిజర్వేషన్ల సాధనలో కూడా ముందుండాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం శనివారం నిర్వహించిన బంద్ సందర్భంగా వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించి వారు మాట్లాడిన అనంతరం మేమెంత మందిమో మా వాటా కావాలని, రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటు లో బిల్లు పెట్టాలని నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు పార్లమెంటు, అసెంబ్లీ, రాజ్ భవన్, రాష్ట్రపతి భవన్ లను ముట్టడిస్తామని, ఆ భవనాల్లో తిష్ట వేసిన ఆధిపత్య కులాల వారిని కదిలించనంత కాలం బి.సి హక్కులను సాధించలేమని, ఆ దిశగా బి.సి ఉద్యమ నాయకత్వం ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏండ్లు కావస్తున్నపటికీ ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ సమాజమైన బి.సి లకు పాలనలో వాటా లేకపోవడం దుర్మార్గమని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి వాటా కోసం గత 70 ఏండ్లుగా బి.సి నాయకులు, బి.సి సమాజం పోరాటం చేస్తున్నా ఆధిపత్య వర్గాల పార్టీలకు చలనం లేదని అన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ మొదలుకొని కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం దేశ వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేశారని, కుల జనగణన చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో వాటా కోసం నిరహార దీక్షలు, పాదయాత్రలు చేసిన ఆధిపత్య పాలకుల్లో చలనం లేదని విమర్శించారు.

మండల్ కమీషన్ అమలుకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేసిన ఆధిపత్య వర్గాల వారు తెలంగాణ రాష్ట్రం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా కూడా కేసులు వేసి అడ్డుకుంటున్నారు. ఆధిపత్య వర్గాల వారికి మేలు చేసే ఇ డబ్ల్యు ఎస్ లాంటి చట్టాలను రాత్రికి రాత్రే తీసుకొచ్చే ఆధిపత్య పాలకవర్గాలు బి.సి రిజర్వేషన్ల కోసం మాత్రం చట్టం చేయడం లేదని, బి.సి ల ఓట్లతో గద్దెనెక్కుతున్న పాలకులు బి.సి లకు వాటా ఇవ్వడానికి మాత్రం అడ్డుకాలు వేస్తున్నారని అన్నారు. చట్టంలో సవరణలు చేయడం ద్వారనే తమిళనాడు తో సహా పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లు పెంచారని పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి న్యాయపరమైన అడ్డంకులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలతో పాటు అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా మాత్రమే బి.సి లకు రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అన్నారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమకారులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, పార్టీలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేస్తే స్థానిక సంస్థలతో పాటు చట్ట సభల్లో వాటా సాధించగలమని అన్నారు.










ఆనాడు మండల్ కమీషన్ అమలుకు మద్దతుగా నిరాహార దీక్ష చేసిన మాన్యశ్రీ కాన్షిరామ్ లాగా నేటి బి.సి రిజర్వేషన్లకు మద్దతుగా ఎస్సీ, ఎస్టీలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, తీగల జీవన్ గౌడ్, ఆనంద్ మోహన్, గునిగంటి శ్రీనివాస్, మైదం జయపాల్, చింత సాంబశివరావు, ఇజ్జగిరి సురేష్, కూనూరు రంజిత్ గౌడ్, గుడిమల్ల రవికుమార్, గంధం శివ, వేణుగోపాల్, లడే రమేష్, నల్ల పరమాత్మ, జగన్ మోహన్ రెడ్డి, జి విద్యాసాగర్ రెడ్డి, రామగౌని నర్సింగరావు, వసంత్, యాక స్వామి, డి.సునీల్, చింత నిఖిల్, రామనాథం, మర్రి రాజు, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. బి.సి ఇంటలెక్టువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్, వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి, కుడా మాజీ చైర్మన్ సంఘం శెట్టి సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ లక్ష్మిప్రసాద్, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, శ్రీధర్ రాజు, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు చుక్కయ్య, డాక్టర్ విజయలక్ష్మి, సుశీల తదితరులు ధర్నా వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి బి.సి ల ఐక్య ఉద్యమాలు వర్ధిల్లాలని, పార్లమెంటులో బి.సి రిజర్వేషన్ల బిల్లును పెట్టాలని నినాదాలు చేసారు.

## ఎర్రోళ్ల శీను తండ్రి గారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి.

తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 18 తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు మాజీ టి ఎస్ ఎం ఎస్ ఐ డి సీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ గారి తండ్రి శ్రీ ఎర్రోళ్ల విజ్జయ్య గారు 09-10-2025 న రోజున మరణించారు.నేడు వారి స్వగృహం సిద్ధిపేట జిల్లా గంగాపూర్ గ్రామం వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరియు గంగుల కమలాకర్ గారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.






ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బిసి బంద్ కు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ర్యాలీ



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 18. 42% రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ సంఘాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన బంద్ కు ఇల్లందు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలిపి పట్టణంలోని పురవీధుల్లో తిరుగుతూ 42% బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు మరోసారి పరిశీలించాలని వారు తెలిపారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ, తెలుగుదేశం పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు పాలముల బాలకృష్ణ కార్యదర్శి దేశవత్ శ్రీహరి, సీనియర్ టిడిపి నాయకులు రాజేందర్ గౌడ్, మనుబోతుల నర్సయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ మాట్లాడుతూ బీసీలకు న్యాయమైన డిమాండ్ 42% రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని దీని తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతుంది అని వారు తెలిపారు బీసీలకు రాజ్యాధికారం అందించింది తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల కోసం వారి ఉన్నతి కోసం అనేక అవకాశం కల్పించిన తెలుగ దేశం పార్టీ అని ఈరోజు కేంద్రంలో కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న కింజరపు రామ్మోహన్ నాయుడు ఒక బీసీ అని ఈ అవకాశాన్ని కల్పించింది కూడా తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాల కోసం వారి ఉన్నతి కోసం అనేక అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అని, నాడు ఉమ్మడి రాష్ట్రంలో దేవేందర్ గౌడ్ కి జిల్లా పరిషత్ చైర్మన్ గా, హోం మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా బీసీలకే అవకాశం అందించింది అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని బీసీల న్యాయమైన రిజర్వేషన్లు అందే వరకు బీసీల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందుఉన్నా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ర్యాలీ ని ముగించారు. ఈ కార్యక్రమంలో ,మైపా బాలరాజు,దగ్గుల లింగయ్య యాదవ్,అయ్యోరి నాగరాజు, మోహన్ లోద్, రాంగోపాల్, మాటేలా రత్నాకర్,గోగేలా రాజేష్, కామ ప్రణయ్, నవీన్,నాగుల్,శ్యామ్, క్రాంతి,రాజు,లక్క శ్యామ్,తుపాకుల రాము, బాసాని ప్రణయ్, రాజు, ఆనంద్, సంతోష్, నాగసాయి, శ్రీవెద్,

## 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకై ఈరోజు ఇల్లందులో బంద్. మద్దతు తెలియజేసిన వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు.




తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 18.సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ , కాంగ్రెస్ , బిఆర్ఎస్ , సిపిఐ, సిపిఎం , మాస్ లైన్ , తుడుం దెబ్బ , ఎం ఆర్ పి ఎస్ తదితర సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజానీకం పాల్గొనడం జరిగింది. ఇల్లందు పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్ లో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో నాయకులు ఆవునూరి మధు, మడత వెంకట్ గౌడ్, దిండిగల రాజేందర్, తదితరులు మాట్లాడుతూ, వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరితో కలిసి ఇల్లందు బందును విజయవంతం చేయుట కొరకు భారీ మోటార్ ర్యాలీ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రజక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ లాఫ్టర్ యోగ శిక్షణ కేంద్రం అటవీ అధికారికి ఆహ్వానము, సభ్యత్వం.




తొలి సమయం , ఖమ్మంఅక్టోబర్, 18.ఖమ్మం జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ ఐఎఫ్ఎస్కి లాఫ్టర్ యోగ సొసైటీ లో సభ్యత్వాన్ని వారికి అందజేస్తూ, అర్బన్ ఫారెస్ట్ వెలుగుమట్ల జాతీయ లాఫ్టర్ యోగ శిక్షణ కేంద్రం ఖమ్మం లో నవంబర్ రెండవ తేదీన లాఫ్టర్ యోగ 2.0 ఆనంద యోగ విద్య ఉచిత శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి వారిని ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేసినట్లుగా లాఫ్టర్ యోగ సొసైటీ జాతీయ చైర్మన్ మరియు తెలంగాణ యోగ సంఘ రాష్ట్ర అధ్యక్ష సేవక్ యోగవిద్యను కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశంగా చేర్చాలని హైకోర్టులో పిల్ దాఖలు చేసిన మరికంటి వెంకట్ అడ్వకేట్ తెలియజేశారు ఈ కార్యక్రమం శిక్షణ అనంతరం పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో పాటుగా ఉచిత భోజన వసతి హెల్త్ చెకప్ మందుల పంపిణీ ఉంటుందని ,ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని ఈ కార్యక్రమానికి వేలాదిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ శిక్షణ కార్యక్రమంలో లాఫ్టర్ యోగ మెడిటేషన్ , లాఫ్టర్ యోగ బ్రీతింగ్ టెక్నిక్స్, లాఫ్టర్ యోగ ఫిస్ట్ సామూహిక నవ్వుల యోగ విందు, ఆనందతాండవం ఇంకా అనేక లాఫ్టర్ యోగ సైన్స్ శిక్షణలు ఉంటాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఉచిత రిజిస్ట్రేషన్ కు ఈ చరవాణి నెంబర్ కు సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు 9848518042.

# ప్రజా కళాకారుడు భూక్యా సత్యనారాయణ మృతి..




నిరంతరం ప్రజావేదికల పై గజ్జెకట్టి గంతులేసిన సత్తెన్న మృతి పీడిత ప్రజలకు, సమాజానికి తీరనిలోటు



**విశ్వ సమాజం వ్యవస్థాపకులు అడ్వకేట్ విశ్వ**

తొలి సమయం, మహబూబాబాద్ అక్టోబర్ 17:తెలంగాణా ఉద్యమ స్వరం మూగ బోయింది, భూక్యా సత్యనారాయణ ఇకలేరు, గజ్జెకట్టి గంతులేసే సత్తెన్న అలియాస్ పెద్దన్న ఇకలేరు అంటే నమ్మలేని నిశ్శబ్దం మానుకోట కళాకారుల్లో కంటనీరు పెట్టించింది. శనివారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు ఆయన పార్థివ దేహాన్ని అతని స్వగృహంలో దర్శనార్థం ఉంచారు తెలంగాణా విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ సమాజం వ్యవస్థాపకులు అడ్వకెట్ విశ్వ మరియు విశ్వ సమాజం వ్యవస్థాపక కన్వీనర్ బాజే సైదులు మృతులు సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ ఉద్యమం లో చురుగ్గా తన గళా న్ని అందించారు అన్నారు ఆ సమయం లో ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో విస్తృత కళా ప్రదర్శనలు ఇచ్చారు అని గుర్తు చేసారు

# వనపర్తి ఆర్టీసీ డిపో దగ్గర బందు కార్యక్రమం






తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 18 తెలంగాణ రాష్ట్ర బందు లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్ర దగ్గర బందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం బ్యాంకులు చేయించడం, విద్యాసంస్థలు, షాపులు బందు చేయించడం జరిగింది . ఈ బంధు కార్యక్రమంలో బిసి సంఘాలు,కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ,బందులో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గణేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు అరుణ్ కుమార్,సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మి తదితరులు ప్రసంగిస్తూ బిసి రిజర్వేషన్లు 42% అమలు చేయాలని,ఈరోజు బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వాహపక్షాలు మద్దతు గా కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయడం జరిగింది. వనపర్తి పట్టణంలో ఆర్టీసీ డిపో పూర్తిగా బంధు జరిగింది. షాపుల యజమానులు స్వచ్ఛందంగా బంధు పాటించారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కులగన న చేసి 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆరు నెలలైనా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని, రాష్ట్ర క్యాబినెట్ బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ గారికి పంపగా ఢిల్లీకి పంపారని ఈ రెండు కూడా బిజెపి ప్రభుత్వం అట్టిపెట్టుకున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు కోసం జీవో నెంబర్ 9 తెచ్చి అమలుకు సిద్ధం కాగా కొంతమంది హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని,రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా తిరస్కరించిందని కాబట్టి బీసీ రిజర్వేషన్లకు బిజెపి అడ్డుగా ఉందని అట్టి బిజెపి మళ్లీ బందుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ద్వంద వైఖరితో బిజెపి వ్యవహరిస్తుందని ప్రజలు, బీసీలు అర్థం చేసుకొని సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఉన్న బిజెపిని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్, చిన్న కురుమన్న,పృథ్వి నాదం,గోపాలకృష్ణ,ఎత్తం శివ, కుతుబ్,మహేష్,విష్ణు,చందు, రాజేష్, సిపిఎం నాయకులు డి కురుమయ్య, గంధం మదన్, బాలరాజు,వీరేందర్, పుల్లయ్య,మద్దిలేటి, ఉమా, సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

# బీసీ 42 శాతం రిజర్వేషన్ ర్యాలీలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య ఉద్రిక్తత




తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 18
తొర్రూరు డివిజన్ కేంద్రంలో గల బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సిపిఐ సిపిఎం పిడిఎస్యు బిజెపి పార్టీలు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నాయి తోరూర్ మండలంలోని వ్యాపార సంస్థలు షాపులు బస్సు డిపోలు స్వచ్ఛందంగా బందు చేసినారు ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు నిలిచిపోవడంతో నిరాశకు గురైన బీసీ జేఏసీ వర్గాలు ఈరోజు పిలుపునివ్వగా అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలు బందుకు మద్దతు తెలిపాయి ఈ సందర్భంగా పలు సంఘాలు ర్యాలీలపై బైక్ ర్యాలీలు తీయడం జరిగింది పట్టణం అంత ప్రశాంత వాతావరణంలో ఉండగా బస్టాండ్ సమీపంలోకి కాంగ్రెస్ టిఆర్ఎస్ బైకు ర్యాలీ రాగా ట్రాఫిక్ జామ్ అయింది రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీ బందు మద్దతు తెలుపుతున్నప్పటికీ బస్టాండ్ సెంటర్ వద్ద ఇరు పార్టీల ర్యాలీలు ఎదురెదురుగా రావడంతో వాగ్వివాదం చెలరేగింది మాటా మాటా పెరగడంతో తోపులాటకు దారి తీసింది ఒక దశలో పరస్పర విమర్శలు నినాదాలతో అక్కటి వాతావరణం ఉద్రిక్తంగా మారింది ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పరిస్థితి తీసుకొచ్చారు రెడ్డి వర్గ నాయకులు జాడ కనిపించలేదు ఇతర కులస్తులు అందరూ కుల సంఘాల తరఫున తొర్రూరు పట్టణంలో భారీ ర్యాలీ తీసి బీసీ నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది నేనంటే నేను నేనంటే నేనను పోటీ పడుతున్న వైనం రానున్న రోజులలో ఈ బీసీలకు రిజర్వేషన్ వచ్చుట లేదా అన్నది అంతుచిక్కని పరిస్థితి అన్ని పార్టీలు మద్దతు తెలిపిన రిజర్వేషన్ మరి ఎక్కడికి పోయింది ఇంతవరకు రిజర్వేషన్ జాడ లేదు దీనికి బాధ్యత వహించాల్సిన కేంద్రం కూడా బీసీకి మద్దతు ఇస్తున్నాను అంటున్నారు. స్టేట్ గవర్నమెంట్ కూడా మీ మద్దతిస్తున్నామని చెప్తున్నారు 42 శాతం రిజర్వేషన్ వచ్చేనా అంకెలాగే మిగిలే పరిస్థితి ఉందా అని నాయకులు ఉక్కిరిబిక్కిరి కావలసిన పరిస్థితులు నెలకొన్నాయి

# 42 శాతం బి సి రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో పెట్టి ఆమోదించాలి

## సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు





సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్ 18 సుజాతనగర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం గా కొనసాగింది సుజాతనగర మండలం లో బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడి బీసీ ఐక్య కార్యచరణ కమిటీ బంద్ పిలుపులో భాగంగా సిపిఐ కాంగ్రెస్ సిపిఎం బిఆర్ఎస్ మరియు వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలంలో బీసీ బంద్ నిర్వహించడం జరిగింది అనంతరం సుజాతనగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ సుజాతనగర్ మండలం కార్యదర్శి కోమారి హనుమంతరావు
మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోవడం దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించినా ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు బీసీల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం19 అక్టోబర్2025

# వార్షికోత్సవ తనిఖీలలో భాగంగా సుజాతనగర్ పోలీస్

సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్:18సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను శనివారం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు వార్షిక సందర్శనలో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఆయన పరిసరాల పరిశుభ్రత సిబ్బంది పనితీరు ప్రజల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఆయుధాలు అలాగే రికార్డులను పరిశీలించి గతంలో పెండింగ్ లో ఉన్న పాత కేసు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సీఐ ఆర్ వెంకటేశ్వర్లు స్థానిక ఎస్సై ఎం రమాదేవి ఏఎస్ఐ బాబురావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులను త్వరితగతిన విచారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో పరిష్కారం అందించాలని అలాగే పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టుకు నివేదికలు అందించాలని కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు న్యాయం అందించలేమని పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీట్స్ సస్పెక్ట్ షీట్స్ హిస్టరీ షీట్స్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వారి ఫోటోలను వేలిముద్రలను అప్ డేట్ చేయాలన్నారు వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సైబర్ నేరాలకు గురికాకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ముఖ్య కూడళ్ళ వద్ద నిఘాను ముమ్మరం చేసి తప్పని సరిగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయాలని గ్రామస్తులతో మమేకమవుతు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని మహిళల భద్రతకు అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ మహిళల సమస్యల పట్ల వేగంగా స్పందించాలని తెలిపారు సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను




పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ప్రతి రికార్డును పరిశీలించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సీఐ ఎస్ఐ లను అడిగి తెలుసుకున్నారు రిసెప్షన్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి అని మహిళలు చిన్నారులు వృద్ధుల సమస్యలను సానుకూలంగా విని సామరస్యంగా వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు

## విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

## కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్లు ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్లు ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

## పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రీయ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు. బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా



పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

## క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిధియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %ఽ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్ధం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో "సాపోనిన్లు " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.పంట కోత %ఽ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101